క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షిక వేడుకలు



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలోని సి.నాగులవరం ప్రాథమిక పాఠశాల వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చదమౌళేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ జె ప్రసాదరావు, సర్పంచ్ ముప్పాళ్ల వసంతరాజు, వీరభద్ర వీరాంజనేయ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మూరం మొరార్జి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు–నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులు అంకితభావంతో చదివి ఉన్నత స్థానాలు సాధించాలని కోరారు.

నవధాన్యాల సాగుతో సమృద్ధిగా భూసారం



ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు వివరిస్తున్న ఐసీఆర్పీ శృతి

టంగుటూరు: నవధాన్యాల సాగుతో భూమి సారవంతంగా మారుతుందని, తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో మంచు పిలుపురాజు పొలంలో ఘనజీవామృతం, బీజామృతం, బంకమట్టి, బూడిదలో 30 రకాల విత్తనాలను విత్తన గుళికలుగా చేసుకొని వెదబెట్టారు. ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ.. విత్తన గుళికలు మొలకెత్తిన 45 రోజుల తర్వాత పశువుల మేతగా, పచ్చిరొట్టగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు ప్రకృతి వ్యవసాయాధికారులు ఎల్1 వెంకట్రావు, ఐసీఆర్పీలు శృతి పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి, మహోన్నతుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జి.రవికుమార్‌మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, సీహెచ్ సాల్మన్, అబ్రహం లింకన్, సీహెచ్ కిషోర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, షఫీ ఆజాద్, పెన్నా వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక పరిషత్ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా టి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సింగిల్‌విండో డైరెక్టర్ తాతపూడి నాని, జుటికె దానియేలు, వేమవరపు సామ్యూల్ పాల్గొన్నారు.

పామూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డిలు అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, బద్దిపూడి మార్కు, నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మద్దిపాడు మండలం చిమటలో..

అదే విధంగా ప్రజాసంఘాలు, ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కనిగిరి రూరల్: బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా డీహెచ్‌పీఎస్, సీపీఐ, పలు దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్

కొండపి: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ సామాజిక సంస్కర్త అని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతిని కొండపి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అతిథి గృహంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోటిలింగయ్య, ఆరికట్ల హరి నారాయణ, వల్లంరెడ్డి రమణారెడ్డి తదితరులు నివాళులర్పించారు. కొండపి మండల పరిషత్ కార్యాలయం ఎదుట జగ్జీవన్‌రామ్ విగ్రహానికి స్థానిక అరుంధతి కాలనీ యువత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జగ్జీవన్‌రామ్ నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పొన్నలూరు: భారతదేశం గర్వించదగిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పేర్కొన్నారు. మండలంలోని ఓరుగంటివారిపాలెంలో బుధవారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కూరపాటి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మండలంలోని చిమట ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఈఎఫ్ నాయకులు ఎం బసవయ్య, బీ కిరణ్, బీడీ కిషోర్ కుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.సుధాకర్‌రావు, ప్రభుదాస్, కె.సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

టంగుటూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. బొమ్మల సెంటర్, అరుంధతి నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహం, చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్, వైఎస్సార్ సీపీ ప్రచారం విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు బీనీడి ఉదయ కుమార్, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, మేదరమిట్ల భరత్‌రెడ్డి, చక్కా రాజేశ్వరరావు, కొమ్ము బుజ్జి, దుగ్గిరాల పేరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు జగ్జీవన్‌రామ్

సింగరాయకొండ: స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ చైతన్య సదన్‌లో డాక్టర్ బాబూజీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. చైతన్యసదన్‌లో రీడింగ్ రూమ్ నిర్మించానని, జగజ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు రూ.లక్ష విరాళంతోపాటు ఫ్లోరింగ్‌ను తన సొంత నిధులతో నిర్మిస్తానని ప్రకటించారు. సీఐ దాచేపల్లి రంగనాథ్, ఉపాధ్యాయుడు డి.విజయానంద్, ఆదిపోగు కొండయ్య, పాస్టర్ సైమన్‌బాబు, షేక్ సలీంబాషా, సోమిశెట్టి సురేష్, అల్లు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, కె.నాంచార్లు, తదితరులు పాల్గొన్నారు.



ఓరుగంటివారిపాలెంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ వెంకయ్య



టంగుటూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వరికూటి



సింగరాయకొండలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ బత్తుల

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం



పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాల అమల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని బల్లిపల్లి సచివాయంలోని అడ్డరోడ్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడా ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేశారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీదేనన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గడప గడపకు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. తక్షణ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధి బుక్ లెట్‌ను అందచేశారు. తొలుత గంగసాని రామసుబ్బారెడ్డి, కె.మోహన్‌రావు, సర్పంచ్ ధనలక్ష్మీ, ఉప సర్పంచ్ లక్ష్మిరెడ్డి, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, బాపతు నారాయణరెడ్డి, నాగిరెడ్డి, మల్లెల యాకోబు, మాజీ ఎంపీటీసీ బాల మాలకొండారెడ్డి, ఎంపీటీసీ దేవసాయం, గోపాల్‌రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, మాలీ యాదవ్, గజ్జల కోటిరెడ్డి, బాపతు పెద్దిరెడ్డి, చిన్నయ్య, బాల అంకయ్య, ఏసు పాల్గొన్నారు.

తమ్ముడే సూత్రధారి?

● ఆస్తి కోసం ఘాతకం
● పోలీసుల అదుపులో నిందితులు

కనిగిరి రూరల్: పట్టణంలోని కాశినాయన గుడి వీధిలో వి.సుశీల(42) అనే మహిళ మంగళవారం దారుణహత్యకు గురైన సంగతి విదితమే. అయితే ఈ హత్య చేసింది విజయవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తులు కాగా, చేయించింది మృతురాలి తమ్ముడిగా ప్రచారం జరుగుతోంది. మృతురాలి తమ్ముడు శ్రీను దుబార, ఇతరత్రా వ్యవహారాలతో ఉన్న ఆస్తిని పోగొట్టుకుని అప్పుల్లో ఉన్నాడు. ఈ క్రమంలో ఒంటరి అయిన అక్క ఆస్తిపై కన్ను వేశాడు. కొద్ది కాలంగా ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఎలాగైనా అక్క ఆస్తిని దక్కించుకోవాలనే ఉద్దేశంతో పథకం పన్నాడు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన ఓ మహిళ ద్వారా విజయవాడ ప్రాంతానికి చెందిన ఓ యువకుడిని పరిచయం చేసుకుని సుశీలను హత్య చేసేందుకు రూ.2 లక్షల సుపారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. పథకంలో భాగంగా విజయవాడకు చెందిన యువకుడు.. అదే ప్రాంతానికి చెందిన మరొకరిని సాయంగా తెచ్చుకొని సుశీలను హత్య చేసినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఒంటరిగా ఉంటున్న సుశీల వద్దకు వెళ్లి ఇంటి పై పోర్షన్ అద్దెకు కావాలని పైకి తీసుకెళ్లి దారుణంగా గొంతు కోసి హత్య చేసినట్లు తెలుస్తోంది.



ఘటనా స్థలిని పరిశీలిస్తున్న డాగ్ స్క్వాడ్ బృందం



ఘటనా స్థలంలో ఉన్న కత్తి వాసన పడుతున్న జాగిలం

పోలీసుల అదుపులో నిందితులు..?

మంగళవారం రాత్రి ఘటనా స్థలిని వెంటనే పరిశీలించిన పోలీసులు నూతన సాంకేతిక విధానంతో తక్షణం నిందితులను గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బుధవారం కనిగిరికి వచ్చిన డాగ్ స్క్వాడ్ జాగిలం కూడా మృతురాలి తమ్ముడు నివాస ప్రాంతం ఏరియాలో, నాగులచెరువు ప్రాంతంలో, ఏటీఎం వద్ద తిరిగింది. ఘటన స్థలిని క్లూస్ టీం బృందం పరిశీలించింది. ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత స్వర్ణ మహావీర్, సీఐ రామకృష్ణారెడ్డిలు ఘటన ప్రదేశాన్ని పరిశీలించి, సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.

కారు, ట్రాక్టర్‌ను ఢీకొన్న ట్రాలర్ లారీ

● ప్రమాదంలో ఒకరు దుర్మరణం



ప్రమాదానికి గురైన ట్రాక్టరు, ట్రక్

సింగరాయకొండ: మరమ్మతులకు గురై నిలిచిపోయిన ట్రక్‌ను ఇనుప చైనుతో ట్రాక్టరుకు కట్టి లాక్కుని వెళ్తుండగా వెనుకే వస్తున్న ట్రాలర్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ సూదనగుంట సురేష్(48) మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట ఫ్లయ్ ఓవర్‌పై చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా నాగాయలంకకు చెందిన చింతా రాంబాబు, క్లీనర్ చింతా గోపిరాజు నెల్లూరు మార్కెట్‌కు చేపలు తీసుకెళ్లి అన్‌లోడ్ చేశారు. తిరుగు ప్రయాణంలో రాత్రి వేళ సుమారు 3 గంటల సమయంలో కె బిట్రగంట ఫ్లయ్‌ఓవర్ వద్దకు రాగానే వారి ట్రక్ మొరాయించింది. దీంతో ఒంగోలు నగరంలోని కమ్మపాలేనికి చెందిన సూదనగుంట సురేష్‌తో మాట్లాడి మెకానిక్ షెడ్డుకు తీసుకెళ్లేందుకు ట్రాక్టరును రప్పించారు. ట్రాక్టరుతో ట్రక్‌ను కొంత దూరం లాక్కెళ్లిన తర్వాత వెనుక నుంచి అతివేగంగా వెళ్తున్న ట్రాలర్ లారీ ఢీకొట్టింది. ముందు ఉన్న ట్రాక్టరును ట్రక్ బలంగా తగలడంతో డ్రైవర్ సురేష్ అదుపుతప్పి రోడ్డుపై పడి పోయాడు. ఈ క్రమంలో ట్రక్ టైర్లు సురేష్ పైకి ఎక్కడంతో తీవ్రగాయాలయ్యాయి. ట్రక్ డ్రైవర్ చింత రాంబాబుకు స్వల్ప, క్లీనర్ చింత గోపిరాజుకు తీవ్ర గాయాలయ్యాయి.

క్షతగాత్రులు ముగ్గురినీ హైవే అంబులెన్స్‌లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సురేష్ మృతి చెందగా, గోపిరాజు పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఫ్లయ్‌ఓవర్‌పై వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో భారీ క్రేన్ సాయంతో పక్కకు తొలగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు వివరించారు.



తీవ్రంగా గాయపడిన సురేష్

‘మా నమ్మకం నువ్వే జగన్’ విజయవంతం చేయండి

కనిగిరి రూరల్: పార్టీ శ్రేణులు ‘మా నమ్మకం నువ్వే జగన్’ నినాదాన్ని ప్రతి ఇంట్లోని ప్రజలకు సమర్థవంతంగా చేరువ చేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం ఈ నెల 7 నుంచి జరగనున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమ ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు అంతా సమష్టిగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించాలన్నారు. ప్రతి కుటుంబంలో ఏదో ఒక పథకం లబ్ధి చేకూరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకూడదన్నారు. నాలుగేళ్లలో అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా రూ. 2 లక్షల కోట్లు నగదు జమ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి, సచివాలయ టౌన్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, షఫీ ఆజాద్, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ కన్వీనర్లకు కిట్‌లను అందజేస్తున్న హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బయ్య

పామూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించేందుకు తలపెట్టిన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లకు అవగాహన కల్పించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పుల బహూకరణ

పొన్నలూరు: జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఓరుగంటివారిపాలెం గ్రామంలో కడియాల మాల కొండయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామారావు రూ.20 వేల విలువైన డప్పులను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కళాకారులకు బహూకరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల రవణయ్య, మాధవ, శేషయ్య, గొల్లపూడి రవణయ్య, పల్లపోతు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు డప్పులు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ మృతి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ మాదాసి వెంకయ్య



లక్ష్మీన్నారాయణ(ఫైల్)

మద్దిపాడు: మండలంలోని రామాయపాలెం మాజీ ఉప సర్పంచ్ ఎర్రమోతు లక్ష్మీన్నారాయణ(62) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ కీలక నేత అయిన లక్ష్మీన్నారాయణ మృతి విషయం తెలుసుకున్న పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య రామాయపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీన్నారాయణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బోద రమణారెడ్డి, చిమట, మద్దిపాడు సొసైటీ అధ్యక్షుడు మాకినేని వెంకట్రావు, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, టీసీ నాయకులు మాచేపల్లి నాగయ్య, చిన్నప నాయుడు, రమణయ్య, కోటేశ్వరరావు, పెట్లూరి బాలకోటిరెడ్డి, దేవరపల్లి వరుణ్ ఉన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్

● ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



మహిళలకు చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: మహిళలను ఆర్థిక శక్తిగా ఎదగాలని సంక్షేమ పథకాలన్నీ వారికే అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు చంద్రబాబు వడ్డీ మాఫీ, రుణమాఫీ, పసుపు కుంకుమ పేరుతో మోసం చేశాడని ఘాటుగా విమర్శించారు. మనసున్న మహారాజు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తూ నేరుగా వారి ఖాతాలకే రూ.లక్షల కోట్లు జమ చేశారని కొనియాడారు. చంద్రబాబు పాలనలో పథకాలన్నీ పచ్చ చొక్కాల వారికే అందేవని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో చంద్రబాబు, లోకేష్ బాబు నుంచి క్షేత్ర స్థాయిలో ఉన్న టీడీపీ కార్యకర్తల వరకు దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం జరిగిందని ఘాటుగా విమర్శించారు. మోసపు మాటలతో.. అసత్య ప్రచారాలతో వీధుల్లోకి వస్తున్న పచ్చ చొక్కాల వారిని అక్క చెల్లమ్మలు నిలదీయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు నిచ్చారు.

ఏడాది లోగా ఇంటింటికీ సాగర్ నల్లా..

పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.132 కోట్లతో సమగ్ర మంచి నీటి పథకం మంజూరు చేశారన్నారు. నీటి స్కీం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఏడాది లోగా ప్రతి ఇంటికి నల్లా ద్వార సాగర్ నీటిని అందించి ప్రజల దాహార్తి తీర్చుతానన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఒక్క మూడో విడత ఆసరా పథకం కింద పట్టణంలోని 516 గ్రూపుల్లోని అక్క చెల్లమ్మలకు రూ 4.49 కోట్లు ఖాతాల్లో జమయ్యాయన్నారు. రెండేళ్లలో పట్టణంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, శ్రీరాం సతీష్, ఎస్‌కే జిలానీలు మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రాను సన్మానించారు. తొలుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కౌన్సిలర్లు టి.సుజాతారెడ్డి, సయ్యద్ రిజ్వాన ఖాలక్, పసుపులేటి దీప, దేవకి సత్యావతి, దేవరాజ్, దాసరి మురళీ, వేల్పుల వెంకటేశ్వర్లు, రామన బోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, చొప్పరపు తిరుపతయ్య, షఫీ అజాద్, కోఆప్షన్ సభ్యుడు అబ్రహం లింకన్, ఖాజామొహిద్దీన్, చింతం శ్రీను, మెప్మాటీఎంసీ రఘు తదితరులు పాల్గొన్నారు.





నిమ్జ్ భూముల్లో సర్వే వేగవంతం చేయాలి



భూముల వివరాలపై చర్చిస్తున్న ఆర్డీఓ

పామూరు: నిమ్జ్ భూముల్లో సర్వే వేగవంతం చేయాలని కనిగిరి ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ తహసీల్దార్ మిడసల జ్వాలా నరసింహం, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మండలంలోని మాలకొండాపురంకు చెందిన పొలాల్లో ప్రతిపాదిత నిమ్జ్‌కోసం భూములను వారు క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా 1689 ఎకరాల భూముల్లో ప్రస్తుత పరిస్థితులు బోర్లు, సోలార్, డ్రిప్, సాగు భూములు, ఉద్యానవన పంటలు ఇతర వివరాలను నాలుగు బృందాలుగా సర్వేచేస్తుండగా వారితో ఆర్డీఓ వివరాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన నిమ్జ్ ప్రతిపాదిత భూముల మ్యాప్‌ను పరిశీలించి సర్వే వేగవంతంపై పలు సూచనలు చేశారు. భూముల ప్రస్తుత మార్కెట్ విలువపై రైతులతో చర్చించారు. ఆయన వెంట ఆర్ఐ నరగా ప్రవీణ్, వీఆర్ఓ ఖాజారఫి, సర్వేయర్లు దిలీప్, మహేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ ఆవిష్కరణ



టంగుటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న చింతపల్లి హరిబాబు

టంగుటూరు: ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా మొదలు కానున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచనల మేరకు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమం విజయవంతానికి గ్రామ స్థాయిలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురెంద్ర, టంగుటూరి రామకృష్ణ, సూదనగుంట వెంకటస్వామి, తన్నీరు వీరనారాయణ, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, మేదరమిట్ల భరత్‌రెడ్డి, ఏలూరి వంశీ, దుగ్గిరాల పేర్రాజు, కొమ్ము కోటేశ్వరరావు, గుంతోటి వంశీ, కొమ్ము బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో 857 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం గ్రామాల రైతులు బుధవారం 932 పొగాకు బేళ్లు తీసుకురాగా వ్యాపారులు 857 కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 46 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కేజీ రూ.200, అత్యల్ప ధర రూ.161, సరాసరి ధర రూ.197.37 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

పొగాకు సరాసరి ధర రూ.193

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో బుధవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ.193 పలికింది. ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1093 బేళ్లను వేలానికి తీసుకురాగా 1058 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200 కాగా, కనిష్ట ధర రూ.160 పలికిందని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

